నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# వనపర్తి

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023
WANAPARTHY
పేజీలు PAGES : 12



మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

కారులో హుషారు నెలకొన్నది. బీఆర్‌ఎస్‌లోకి వలస జోరు కొనసాగుతున్నది. రాష్ట్రంలో, వనపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. బీడు భూముల్లో కృష్ణమ్మ జలసిరులు సంతరించుకొని లక్షా 25 వేల ఎకరాలు సాగవుతుండడం.. గతంలో జరగని ప్రగతిని చూసి ఎందరో ఆకర్షితులవుతున్నారు. నాయకులు, ప్రజలతోపాటు యువత సైతం స్వచ్ఛందంగా జాయిన్ అవుతున్నారు. చేరికల పర్వం నిరంతరం కొనసాగుతూనే ఉన్నా.. అక్టోబర్ నెలంతా చేరికల హోరు కనిపించింది. ప్రతిపక్షాలు డీలా పడడంతో ఒకే ఒక్కడిగా.. కారు జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. ఇటు చేరికల్లోనూ.. అటు ప్రచారంలోనూ దూకుడు కనిపిస్తున్నది. మరోవైపు తండాలు, గ్రామాలు బీఆర్‌ఎస్‌కే జై కొడుతున్నాయి. నిరంజన్‌రెడ్డినే మరోసారి గెలిపించుకుంటామని ప్రజలు తీర్మానాలు చేస్తున్నారు. మంచి చేసే సర్కారుకు అండగా ఉంటామని ప్రకటిస్తున్నారు.

- వనపర్తి, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)



తాజాగా మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

# కారు.. హుషారు

## బీఆర్‌ఎస్ గూటికి వలసల హోరు

- వనపర్తి నియోజకవర్గంలో చేరికలు
- అభివృద్ధికి ఆకర్షితులై యువత రాక
- వరుస చేరికలతో మరింత బలోపేతం
- ప్రగతికి బాటలు వేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



వివరాలు 4లో..

బీఆర్‌ఎస్ హయాంలో

# మైనార్టీలకు పెద్దపీట

- మరోసారి ఆశీర్వదించి మీ సేవ చేసుకునే అవకాశం ఇవ్వండి
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- ఘనంగా మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం
- బీఆర్‌ఎస్‌లో చేరిన పెబ్బేరు మండల నాయకులు

8

# అభివృద్ధికి అండగా నిలవాలి

- పేదలకు మంచి జరగాలంటే కేసీఆరే సీఎం కావాలి
- 6న ప్రగతి ప్రదాత సభను విజయవంతం చేయాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ కౌన్సిలర్‌తోపాటు వంద మంది నాయకులు

8లో..


కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఎన్నికలు సజావుగా జరిపి

# నమ్మకాన్ని నిలబెట్టాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- పీవోలు, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ

8

# కేడీ'ఆర్‌'

## ఆహ్లాదపర్చుతున్న పార్కులు

పార్కులు పచ్చందాలతో ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తున్నాయి. చిన్నారులకు ఆట వస్తువులు, పెద్దలు, యువతకు ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుతో ఉదయం, సాయంత్రం స్థానికులు సరదాగా గడుపుతున్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్న ఉద్దేశంతో ఆనాటి సంస్థానదీశులు రాజారామే శ్వర్ గద్వాల మున్సిపాలిటీలోని 32వ వార్డు పరిధిలోని కేడీఆర్ నగర్‌లో ఆరు పార్కులకు స్థలాలను కేటాయించారు. అయితే గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పార్కు స్థలాలన్నీ అన్యాక్రాంతమయ్యాయి. తర్వాత ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిరంజన్‌రెడ్డి పార్కుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. సుందరీకరణ పనుల కోసం దాదాపు రూ.కోటి కేటాయించి ఆధునీకరించారు. దీంతో పట్టణవాసుల సందడి నెలకొంటున్నది.

- వనపర్తి, నవంబర్ 1


కేడీఆర్ నగర్ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్

- వనపర్తిలో పార్కుల పునరుద్ధరణ
- రూ.కోటితో సుందరీకరణ పనులు
- ఓపెన్ జిమ్‌ల, ఆట వస్తువుల ఏర్పాటు
- పచ్చందాన్ని పంచుతున్న లోగిళ్లు
- మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో పనులు

3